పనిచేయకుంటే బదిలీపై వెళ్లిపోండి

- పదేండ్లు నిరంతర విద్యుత్ ఇచ్చి ఇప్పడెందుకు కోతలు?
- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి
- ట్రాన్స్‌కో అధికారులపై మండిపాటు

విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్, సెప్టెంబర్ 26 : పదేండ్లు నిరంతరంగా సరఫరా అయిన విద్యుత్ ప్రభుత్వం మారగానే అంతరాయం ఎందుకు కలుగు తుందని, ఉద్యోగులు పనిచేయకుంటే బదిలీపై వెళ్లిపోవాలని నారాయణ పేట కలెక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో మరికల్, ధన్వాడ మండలాలకు చెందిన ప్రజల తోపాటు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లా డారు. గ్రామాల్లో ఇష్టాను సారంగా ఎందుకు కరెంటు కోతలు విధిస్తున్నారని ట్రాన్స్‌కో అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 24గంటల కరెంటు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసి, కొత్త ప్రభుత్వం రాగానే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పనిచేయడం ఇష్టంలేక పోతే ఇక్కడి నుంచి బదిలీ చేయించుకోవాలని సూచించారు. లేదంటే నాకు చెబితే నేనే బదిలీ చేయిస్తానని ఘాటుగా మందలించారు. కరెంట్ పోయినప్పుడు పంచాయతీ కార్యదర్శులు, గ్రామంలో ఉన్న నాయకులు నోట్ చేసుకోవాలన్నారు. అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ అమలు కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రూ.2,500 రావడం లేదని, రైతు భరోసా ఇవ్వ లేదన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే ప్రభుత్వం సమస్య పరిష్కరి స్తుదన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పుసల్ పాడు మంజూరైన సబ్‌స్టేషన్ పనులు ఎందుకు ప్రారంభించలేదని ఏఈని ప్రశ్నించారు. అనంతరం వంటగ్యాస్ సబ్సిడీ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మరికల్ తాసీల్దార్ జమీల్, ధన్వాడ తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవోలు కొండన్న, సాయిప్రకాశ్, ఎంపీవో పావనితోపాటు అన్నిశాఖ అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలు ఏర్పాటు చేయాలి..

మండల కేంద్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని మరికల్ యువక మండలి సభ్యులు గురువారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి వినతిపత్రం అందజేశారు. అలాగే వారాంతపు సంతకు రైతుబజార్, మినీ స్టేడియం, రూ.5కే పేదలకు భోజనం అందించాలని కోరారు.

ఎమ్మెల్యే సారూ జర భద్రం.!

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 26 : మహబూబ్‌నగర్ పట్టణంలోని లోతట్టు, శివారు ప్రాంతాల ప్రజలు నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. రెండు రోజులుగా పెద్దచెరువు (మినీ ట్యాంక్ బండ్), రామయ్య బౌళి నుంచి వచ్చే వరద నీటితో శివ శక్తినగర్, భగీరథకాలనీ శివారు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులన్నీ బురదమయం కావడంతోపాటు రోడ్లపై నీరు నిలిచి, పరిసరాలు అస్తవ్యస్థంగా మారాయి. ఈ నేపథ్యంలోనే గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి వార్డులైన శివశక్తినగర్, భగీరథకాల నీతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. శివ శక్తినగర్‌లోని శివారు ప్రాంతంలో బురదమయంగా మారిన రహదారిలో నడిచేందుకు ఎమ్మెల్యే తీవ్ర ఇబ్బందులు పడటంతో 'సారూ మీరు జర భద్రం అంటూనే స్థానికులు తమ గోడు వెల్లబో సుకున్నారు.

డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని సంఘం నాయకులు కోరారు. గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

శివశక్తినగర్‌లో బురదలో నడిచేందుకు ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యే యెన్నం

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

నారాయణపేట, సెప్టెంబర్ 26 : గంజాయి, డ్రగ్స్‌ను రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, గంజాయి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్ గందె కార్తీక్ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాల వినియోగంతో యువత పెడదారి పడుతున్నదన్నారు. యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహ్మద్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt Ganji Venkatamma W/o Ganji Venkataiah, aged 75 years, Occ: House hold, R/o H.No. 1-7-185/2A, kothachervu road, Mahabubnagar **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతర ములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel House No.1-7-185/9 along with open land, an extent of 240 sq. yards, Dhaba plinth area 607.50 sq. fts., Mangalore tile roof 348.4 sq.fts., situated within the limits of Kothachervu road, Mahabubnagar Dist. **bounded by: East:** Proposed road, **West:** H.No. 1-7-185/2A, **North:** Open place of Gunj Yellaiah, Ganji Balaiah, Ganji Venkataiah, **South:** Open place of Venkataiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

విశ్వవిద్యాల యానికి ఐలమ్మ పేరు గర్వకారణం

- పాలమూరు కలెక్టర్ విజయేందిరబోయి
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు


గ్రీన్‌బెల్ట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

పేటలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 26 : తెలంగాణ మహిళా విశ్వవిద్యాల యానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప నిర్ణయమని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ గ్రీన్‌బెల్ట్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని, ఆమె చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచి భావితరాలకు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, షబ్బీర్ అహ్మద్, విజయ్, బెన పల్, రజక సంఘం నాయకులు దుర్గేశ్, దశరథ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ :ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 26 : పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎస్పీ జానకి అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ శివకుమార్, ఆర్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తికి ప్రతీక ఐలమ్మ : పేట కలెక్టర్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి చాకలి ఐలమ్మ నాంది పలికారన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఏవో జయసుధ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఇన్‌చార్జి అధికారి ఖలీల్, రజక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

వీరవనిత ఐలమ్మ : పేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసిన స్ఫూర్తినింపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ స్వాతంత్ర్యోద్యమంలో, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మ అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహా, సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఆర్ఎస్సై శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకి

నారాయణపేటలో నివాళులర్పిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

తెలంగాణ వీరవనితకు నివాళి

జడ్చర్ల, సెప్టెంబర్ 26: జడ్చర్ల పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం బాలాజీనగర్, తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఐలమ్మ చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేషనల్ దోబి రిజర్వేషన్ సంఘం జాతీయ కన్వీనర్ శ్రీనివాస్, రజక సంఘం పట్టణాధ్యక్షుడు బి.శివకుమార్, గౌరవాధ్యక్షుడు లక్ష్మయ్య పాల్గొన్నారు. అలాగే జడ్చర్ల సింగ్లగడ్డలో ఐలమ్మ చిత్రపటానికి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ సారిక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఇంతియాజ్ ఖాన్, కౌన్సిలర్ ఉమాదేవి, వీరేశ్, కరాటే స్వామి, పురుషోత్తం, వెంకటయ్య, కృష్ణ, జయరాజు తదితరులు ఉన్నారు.

జడ్చర్లలో నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

పాలమూరు యూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మక్తల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

తెలంగాణ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న బహుజన సమాజ్ నాయకులు

పెద్దజట్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు

జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పట్టపగలు చోరీ

మిడ్జిల్, సెప్టెంబర్ 26: మండలంలోని బోయినపల్లిలో మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు గ్రామానికి చెందిన కుర్వ కృష్ణయ్య ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.21వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయమై మాజీ సర్పంచ్ పోలీసులకు సమాచారం అందించినా స్పందించలేదని ఆరోపించారు.

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

జడ్చర్ల, సెప్టెంబర్ 26: మండలంలోని గొల్లపల్లి శివారులోని 44వ జాతీయరహదారిపై లలితా జీనా తపోవనం వద్ద గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలమ్మ (32) మృతిచెందినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. గురువారం తెల్లవారు జామున మహబూబ్‌నగర్‌కు చెందిన బాలమ్మ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల దవాఖానకు తలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మురుగు కాల్వలో పడి వ్యక్తి..

మిడ్జిల్, సెప్టెంబర్ 26: మురుగు కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చిల్వేర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వర్‌నాయుడు కథనం ప్రకారం.. చిల్వేర్‌కు చెందిన బొల్గం కృష్ణయ్య గౌడ్(33) బుధవారం సాయంత్రం గ్రామంలోని తన బంధువుల దినకర్మకు హాజరయ్యాడు. అనంతరం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. బుధవారం రాత్రి భారీ వర్షం కురవడంతో గురువారం ఉదయం మురుగు కాల్వలో పడి చనిపోయి ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వివాహితపై లైంగికదాడి: కేసు నమోదు

నవాబ్‌పేట, సెప్టెంబర్ 26: నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వివాహితపై లైంగికదాడి చేసిన ఘటనలో బాధ్యుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. గ్రామానికి చెందిన బొంత శివ వివాహితను కొంతకాలంగా వేధిస్తున్నాడని, రెండురోజుల క్రితం బహిర్భూమికి వెళ్లిన వివాహితపై లైంగికదాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యం: కేసు నమోదు

బాలానగర్(రాజాపూల్), సెప్టెంబర్ 26: రాజాపూల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుత్నేపల్లి పంచాయతీ బోడగుట్ట తండాలో ఓ యువతి(18) అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. కోయిల్ కొండ మండలానికి చెందిన యువతి తన అక్క దగ్గరకు నెల రోజుల కిందట వచ్చింది. ఈనెల 25న మధ్యాహ్నం కిరాణా దుకాణానికి వెళ్లివస్తానని ఇంట్లోంచి వెళ్లిన తిరిగి రాలేదు. దీంతో యువతి బావ ఆంగోతు చిన్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రోడ్డు విస్తరణ పనుల పూర్తికి కృషి

- ఎంపీ డీకే అరుణ

జడ్చర్ల, సెప్టెంబర్ 26: రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

సిగ్నల్ గడ్డలో పనులను పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

జడ్చర్లలో సిగ్నల్‌గడ్డ వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు ఆలస్యం కారణంగా నిత్యం ట్రాఫిక్ అంతరాయం అవుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనుల ఆలస్యానికి కారణాలను అధికారుల ద్వారా తెలుసుకొని త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉదయం డాపుల్ రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయి నిర్వాసితులకు ప్రస్తుత రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎకరాకు రూ.25లక్షలు ఇప్పిస్తానని వారికి హామీ ఇచ్చినట్లు నిర్వాసితులు తెలిపారని, దాని ప్రకారం అందరికీ ఇప్పించాలని తెలిపారు. భూ నిర్వాసితులు జీవి తాలతం ఉపాధి కోల్పోతలని.. కాబట్టి వారికి పరిహారం పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

'ఉదండాపూర్' పనులు పూర్తి చేస్తాం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్, సెప్టెంబర్ 26: ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెలుగొమ్ముల, కొత్తపల్లి,లింబ్యా తండా, చిల్వేర్ తదితర గ్రామాల్లో గురువారం ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని కంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితేనే నియోజకవర్గం తోపాటు రంగారెడ్డి జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి వరకూ 9 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని.. అందుకే ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను వెంటనే మొదలు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, ఎంఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బూట్టు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

- నేడు సీఎం చేతులమీదుగా ప్రదానం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 26 : రాష్ట్రంలోనే ఎక్కువగా పాలమూరులో యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేసినందుకు మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయికి రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. ఈ నెల 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు ఆమె అందుకోనున్నారు. పాలమూరు యూనివర్సిటీతో పాటు జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మొత్తం 1,350కి పైగా యువ టూరిజం క్లబ్‌లు జిల్లాలో ఏర్పాటు చేశారు. ఈ టూరిజం ఒక్కో క్లబ్‌లో 25 మంది చొప్పున వలంటీర్లు ఉంటారు. ఈ క్లబ్‌ల ఆధ్వర్యంలో పర్యాటక, సంస్కృతీ, సంప్రదాయాలు, వారసత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. రాష్ట్ర స్థాయి అవార్డు రావడంపై జిల్లా అధికారులు అభినందించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి

జడ్చర్ల, సెప్టెంబర్ 26: ప్రతినిత్యం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లింగంపేట, కోడ్గల్‌లో గురువారం జెడ్పీ సీఈవో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. వానకాలం నీటినిల్వ ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు కాలనీరోడ్లు, మురుగు కాల్వలను శుభ్రం చేయాలని సూచించారు. అనంతం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ మండస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండంలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమల గురించి అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సహాయకుల శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భగా పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో విజయకుమార్, ఏపీఎం మాల్యానాయక్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో

శ్వేతారెడ్డికి ఘననివాళి

జడ్చర్ల, సెప్టెంబర్ 26: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి జయంతిని గురువారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు, ఆమె కూతురు స్ఫూర్తి శ్వేతారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వందపడకల ఏరియా దవాఖానలో రోగులకు, అల్వాన్‌పల్లి సమీపంలోని మలయాళస్వామి ఆశ్రమంలో వృద్ధులకు, జడ్చర్లలోని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాతబస్టాండ్‌లోని సత్యేశ్వర మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి జడ్చర్లలోని అనురాగిణి అనాథాశ్రమంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, యాదయ్య, కోడ్గల్ నవీన్‌రెడ్డి, ఇంతియాజ్, సారిక, రామ్మోహన్, శ్రీకాంతరెడ్డి, కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, జ్యోతికృష్ణారెడ్డి, నర్సింహులు, దానీశ్, కృష్ణా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

లక్ష్మారెడ్డి నివాసంలో శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కూతురు స్ఫూర్తి, బీఆర్ఎస్ నాయకులు

బాధిత కుటుంబానికి చిట్టెం పరామర్శ

విజయ్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, సెప్టెంబర్ 26 : మక్తల్‌కు చెందిన రిపోర్టర్ విజయ్‌గౌడ్ మాతృమూర్తి పెద్ద నారాయణమ్మ బుధవారం రాత్రి మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విజయ్‌గౌడ్ ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఆసిరెడ్డి, ఈశ్వర్ యాదవ్, అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 26 : ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, సీఎం ప్రజావాణి, లోకల్ ప్రజావాణి అంశాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈనెలాఖరులోగా ప్రతి పోలింగ్ పరిధిలోని బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నూతన ఓటరు నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదుకు సంబధించిన అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలపాలన్నారు. అక్టోబర్ మూడో వారం వరకు పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ పూర్తి చేయాలన్నారు. బీఎల్‌వో యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ అందజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఇన్‌చార్జి అధికారి ఖలీల్, స